కోస్టా యాప్ మోసాలపై ఫిర్యాదు

జనగామ చౌరస్తా, జనవరి 18 : ఆస్ట్రేలియాకు చెందిన కోస్టా వెల్ గ్రోన్ ఆన్‌లైన్ యాప్ చేతిలో మోసపోయిన బాధిత యువకులు శనివారం జనగామ అర్బన్ పీఎస్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కోస్టా యాప్‌లో రూ.10 వేలు పెట్టుబడి పెడితే కొద్ది రోజుల్లో రూ.50 వేల ఆదాయం వస్తుందని కొందరు వ్యక్తులు నమ్మబలుకుతూ ఆ కంపెనీ ప్రతినిధులమంటూ తమతో పెట్టుబడి పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులుగా యాప్‌లో పెట్టిన పెట్టుబడి డబ్బులు విత్‌డ్రా కావడం లేదన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశపడి, అప్పులు చేసి మరీ యాప్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత కంపెనీ ప్రతినిధులను సంప్రదిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో కొన్ని వందల మంది బాధితులు ఉన్నారని, బయటకి వచ్చి చెప్పుకోవడం లేదని తెలిపారు. కాగా, ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్యాదులపై స్పందించాలి : ఏఎస్పీ

పోచన్నపేటలో పెట్రోల్‌బంక్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ పండరి చేతన్ నితిన్

బచ్చన్నపేట, జనవరి 18 : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించాలని జనగామ ఏఎస్పీ పండరీ చేతన్ నితిన్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రిసెప్షన్ కౌంటర్‌ను ఆయన పరిశీలించారు. సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. నిందితుల అరెస్టు, క్రైం వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోచన్నపేటలో పెట్రోల్ బంక్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై హమీద్, సిబ్బంది ఉన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

జనగామ చౌరస్తా, జనవరి 18 : అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఎండీ మాజిద్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రేషన్ కార్డు కోసం మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో లేకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అర్హుల కన్నా అనర్హులే జాబితాలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఆరోపించారు. పేర్లు రాని అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జాబితాలో కూడా ప్రభుత్వం ఇదే తప్పుడు విధానం కొనసాగించిందని ఆయన ఆరోపించారు.

బీసీలకు రుణాలు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 18 : అర్హులైన బీసీలకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించి, ఆదుకోవాలని తెలంగాణ బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్ కోరారు. శనివారం డివిజన్ కేంద్రంలో సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యడ రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ బీసీలకు వ్యక్తిగత రుణాలు అందించలేదన్నారు. అర్హులైన బీసీలు రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి వెంటనే గైడ్ లైన్స్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో కొయ్యడ వెంకటయ్య, దామెర రాజారామ్, దామెర రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ (NAMASTHE TELANGANA CLASSIFIEDS)

కావలెను
★వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555
NTW-326584

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బచ్చన్నపేట : గోపాల్‌నగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్

స్టేషన్‌ఘన్‌పూర్ : శివునిపల్లిలో రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

దేవరుప్పుల : కామారెడ్డిగూడెంలో భూములను పరిశీలిస్తున్న అధికారులు

గ్రామాల్లో కొనసాగుతున్న పథకాల సర్వే

పలు చోట్ల భూములను పరిశీలించిన అధికారులు

జఫర్‌గఢ్/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్/దేవరుప్పుల, జనవరి 18 : ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకై చేపట్టిన సర్వే ఆయా గ్రామాల్లో శనివారం కొనసాగింది. జఫర్‌గఢ్ మండలంలోని తిమ్మంపేటలో నిర్వహించిన నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ సర్వేను స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న పరిశీలించారు. మండలంలోని తిడుగు, తమ్మడపల్లి(జి), తిమ్మంపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో నిర్వహించిన సర్వే లో ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్య, ఏవో కర్ణాకర్ రెడ్డి, ఆర్ఐ అనిల్ బాబు పాల్గొన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని గోపాల్‌నగర్‌లో సర్వేను జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ పరిశీలించారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి మోకు కవిత పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లిలో రైతు భరోసా సర్వేలో ఏవో చంద్రన్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఏఈవో ఈశ్వరి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు. గ్రామంలో సాగుకు యోగ్యం కాని భూములు 56 ఎకరాలను గుర్తించినట్లు ఏవో తెలిపారు. దేవరుప్పుల మండల కేంద్రంతోపాటు సింగరాజుపల్లి ప్రాంతాల్లో రైతు భరోసా సర్వే నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ సీహెచ్ శ్రీకాంత్, ఏడీఏ పరశురాం, ఎంఆర్ఐ రాజు, ఏఈవో సాగర్ పర్యటించి సాగుకు యోగ్యం కాని భూములను రైతు భరోసా జాబితా నుంచి తొలగించారు.

జఫర్‌గఢ్ : తిమ్మంపేటలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో డీఎస్ వెంకన్న

బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న తాపీమేస్త్రీల సంఘం బాధ్యులు

మృతుడి కుటుంబానికి తాపీమేస్త్రీల ఆర్థికసాయం

లింగాలఘనపురం, జనవరి 18 : మండలకేంద్రానికి చెందిన తాపీ కార్మికుడు మృతి చెందగా బాధిత కుటుంబానికి తాపీమేస్త్రీల సంఘం నాయకులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. లింగాలఘనపురానికి చెందిన లక్కపెల్లి శంకర్ ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో తాపీ మేస్త్రీల సంఘం నాయకులు ముందుకు వచ్చి శంకర్ భార్య పార్వతికి రూ.9,300 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్యాట నరేశ్, ఉపాధ్యక్షుడు జాగిళ్లపురం ఉప్పలయ్య, కార్యదర్శి గట్టగల్ల సురేశ్, నాయకులు ప్యాట రాములు, గట్టగల్ల బంగారి, ఎండీ గౌస్, ఏదునూరి రవి పాల్గొన్నారు.

బాణాపురం అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వినతి

జనగామ చౌరస్తా, జనవరి 18 : జనగామ పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న నేషనల్ హైవే బైపాస్ రోడ్డులో బాణాపురం వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సీపీఎం జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఈ విషయాన్ని రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ ఈఎన్‌సీ దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూలో అంతర్జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 18 : కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీ ఆధ్వర్యంలో ఈ నెల 21 'డ్రగ్ డిస్కవరీ ఇన్నోవేషన్స్ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. అమెరికా నుంచి డాక్టర్ సాంబారెడ్డి 'న్యూ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్' అనే అంశంపై ఉపన్యాసం చేస్తారని, డాక్టర్ ఎంఎస్ రెడ్డి ప్లీనరీ స్పీకర్‌గా వ్యవహరిస్తారని ప్రొఫెసర్ ప్రసాద్ తెలిపారు. వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, డీన్ గాదె సమ్మయ్య, పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలు కృష్ణవేణి, నరసింహారెడ్డి, స్వరూపారాణి, షాయేద, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేయూ విద్యా విభాగ పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా విజయలత

కేయూ విద్యావిభాగ పాఠ్యప్రణాళికా అధ్యక్షురాలిగా హైదరాబాద్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ విద్యావిభాగ సహ ఆచార్యులు విజయలతను రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విజయలత ప్రస్తుత పాఠ్యప్రణాళికా అధ్యక్షుడు రణదీర్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు.

ఇన్‌చార్జి తెలుగు విభాగాధిపతిగా సురేశ్‌లాల్

కేయూ ఇన్‌చార్జి తెలుగు విభాగాధిపతిగా విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ జ్యోతి మృతి చెందటంతో ఈ ఖాళీ ఏర్పడింది.

అర్హులైన వారికి పథకాలు అందజేయాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట : మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, జనవరి 18 : అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ అందజేయాలన్నారు. పారదర్శకంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి, ఈఈ మాతృనాయక్, డీఈ భజరంగ్‌లాల్, జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, నూకల బాల్‌రెడ్డి, నాయకులు హరీశ్, రమేశ్, గోవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, గంగం సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన రమేశ్ యాదవ్

రఘునాథపల్లి : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల శ్రీశైలం వెళ్లి తీసుకొచ్చిన ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చిల్పూరు : మండలంలోని వేంకటేశ్వరపల్లె గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల గోపాల్‌రెడ్డి(56) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ జిల్లా కోఆర్డినేటర్, రైతు బంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తోకల దివాకర్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

వీసీలో పాల్గొన్న కలెక్టర్

జనగామ చౌరస్తా, జనవరి 18 : కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనగామ కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో నాలుగు పథకాల సర్వే జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒకరికీ పథకాలు వర్తింపజేస్తామన్నారు.

రేపటి ప్రజావాణి రద్దు

జనగామ చౌరస్తా, జనవరి 18 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిపబ్లిక్‌డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేలో జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్నందున కలెక్టరేట్‌లో ఎవరూ అందుబాటులో ఉండరని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఎవరూ కలెక్టరేట్‌కు రావొద్దని ఆయన సూచించారు.

రేపు సోమేశ్వర చిందు యక్షగాన సమితి వార్షికోత్సవం

దేవరుప్పుల, జనవరి 18 : సోమేశ్వర చిందు యక్షగాన సమితి రెండో వార్షికోత్సవాన్ని సోమవారం చినమడూరులో నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు గడ్డం సోమరాజ్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగే వేడుకలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చే యక్షగాన కళాకారులతో ర్యాలీ, అనంతరం కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

కాజీపేట, జనవరి 18 : కాజీపేట చౌరస్తా సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ పండ్ల దుకాణం దగ్ధమైంది. మడికొండకు చెందిన దూల అశోక్ చౌరస్తా సమీపంలోని ఓ దుకాణం అద్దెకు తీసుకుని పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. శనివారం షాప్ ఓపెన్ చేసి రోడ్డు పైకి వచ్చి పండ్ల విక్రయిస్తుండగా షాపులో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలు ఆర్పివేయగా పండ్ల దుకాణం పైఅంతస్తులో ఉన్న బట్టల దుకాణంలోకి మంటలు వ్యాపించాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. ఎస్సైలు లవన్‌కుమార్, శివకుమార్ ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

తరిగొప్పుల/కొడకండ్ల, జనవరి 18 : తరిగొప్పుల మండలంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. మండలంలోని అంకుషాపూర్, బొత్తలపర్రె, బోజ్యాతండా, వాచ్యాతండా, ఎర్రకుంట తండా గ్రామాల్లో దాడులు నిర్వహించగా గుడుంబా తయారు చేస్తున్న బొత్తలపర్రె గ్రామానికి చెందిన భుక్యా కమల, భూక్యా లచ్చుమ్మ, మూడవత్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. వారి వద్ద నుంచి ఆరు లీటర్ల సారా, 5 కేజీల పట్టిక, 250 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని, ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడిలోంల ఎస్సై నరేశ్, ఎండీ యాకూబ్, శ్రీనివాస్, సలీం, దస్తగిరి పాల్గొన్నారు. అలాగే, కొండకండ్ల మండలం గుమ్మలబండ తండాలో గుడుంబా కేంద్రాలపై దాడులు నిర్వహించి 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 కేజీల బెల్లం సీజ్ చేయడంతోపాటు ఆరుగురిపై కేసు నమోదు చేసి, ముగ్గురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బీ సంతోష్ రెడ్డి తెలిపారు. దాడుల్లో ఎస్సైలు కే పద్మ, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

తరిగొప్పుల : బొత్తలపర్రెలో బెల్లం పానాకన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

కొడకండ్ల : గుమ్మలబండ తండాలో బెల్లం పానకం పారబోస్తున్న ఎక్సైజ్ అధికారి

నేడు బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం

తరిగొప్పుల, జనవరి 18 : మండలంలో ఆదివారం బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోమోహన్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే సమావేశంలో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు పాల్గొని విజయవంతం కోరారు.

ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఎన్టీఆర్‌కు మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి

దేవరుప్పుల, జనవరి 18 : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నలుదిశల చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 18 : భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన ఏషబోయిన రమేశ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏషబోయిన రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సమితి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

జనగామ చౌరస్తా, జనవరి 18 : జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కోసం శనివారం జనగామ జిల్లాలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో ఎం రమేశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీహై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు స్టేషన్ ఘన్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్, కొడకండ్ల జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 692 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 492 మంది హాజరైనట్లు తెలిపారు. 200 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. కాగా, కొడకండ్ల జడ్పీహెచ్‌ఎస్‌లో పరీక్ష జరుగుతున్న తీరును డీఈవో రమేశ్ పరిశీలించారు.

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మృతుడి కుటుంబానికి పరామర్శ

జఫర్‌గఢ్, జనవరి 18 : మండలంలోని తమ్మడపల్లి(ఐ)కి చెందిన రడపాక యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం పరామర్శించారు. యాదగిరి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాదెపాక అనితా సుధాకర్‌బాబు, ఇతర మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బడి మానేసిన విద్యార్థితో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసులు

బడి బయట పిల్లలపై సర్వే

జనగామ చౌరస్తా, జనవరి 18 : జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ ఏరియాలో బడి మానేసిన పిల్లలపై స్థానిక కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసులు శనివారం సర్వే నిర్వహించారు. బడికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటున్న పలువురు పిల్లలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. చదువుతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుందరి, సీఆర్పీలు హరిత, దీనామణి తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

సాధారణ ప్రసవాలు పెంచుతాం

బచ్చన్నపేట, జనవరి 18 : మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల సంఖ్యను మరింత పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం సీహెచ్‌సీలో ముగ్గురికి సాధారణ ప్రసవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖానలో సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే, సిబ్బంది, వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు కాంతిస్వరూప్, ఆదిలక్ష్మి, దీప్తి, సృజన, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.